





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
శనివారం 26 జూలై 2025


# వైద్య సేవలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బేష్

**-తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలి. -సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి**
**-అన్ని వేళల్లో వైద్యాధికారులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో -సరిపడా మందుల నిల్వలు ఉండాలి**

కోల్చరం మేజర్ న్యూస్ సూర్య : కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనికి. వైద్య సేవలో జిల్లాలో



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవ గురించి. వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, గదులు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో పెరిగిపోతున్న అక్రమ షెడ్లపై ప్రజల ఆగ్రహం



✦ అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు...తొలగించాలంటూ అధికారులకు గ్రామస్తుల విన్నపం ✦ మున్సిపల్ అభివృద్ధికి అడ్డుగా అక్రమ షెడ్లు ✦ అక్రమ షెడ్ల వల్ల మున్సిపల్‌కు ఆదాయ నష్టం ✦ నిబంధనలు అతిక్రమిస్తున్న షెడ్ల యాజమాన్యం ✦ షెడ్ల నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవు ✦ షెడ్డు పరిమాణం పరిమితులు షడ్బాక్ నిబంధన మేరకు ఉండాలి ✦ షెడ్డు నిర్మాణం మున్సిపల్ బిల్డింగ్ కోడు ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఉండాలి ✦ అదంతా జాంతానై అంతా నా ఇష్టం అంటున్న షెడ్ల యాజమాన్యం

మిగతా 4లో

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

## పార్క్ స్థలం కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

– బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్



మిగతా 4లో

## క్రమ-శిక్షణతో కూడిన నాణ్యమైన గుణాత్మక విద్యతో ఉత్తమ మార్కులు

**విద్యకు క్రమశిక్షణ, పరిశుభ్రత దోహదపడుతుంది : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మిగతా 5లో

## దౌల్తాబాద్ మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ హైమావతి

● మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ● అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు ● నిర్మాణంలో నాణ్యత పాటించాలి ● భూసమస్యలు నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి ● ఎరువులు పక్కదారి పడితే సహించేది లేదు ● మెనూ తప్పనిసరి పాటించాలి



మిగతా 8లో

# వరిలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పై అవగాహన

## : వెంకటాపూర్ లో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్షేత్ర ప్రదర్శన



సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్:వరి పంటల సాగులో భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై రైతులకు సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రాజెక్టు లో భాగంగా శుక్రవారం రూరల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బ్యాక్టీరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు క్షేత్ర స్థాయి-ంలో వరి పంట పొలాలను పరిశీలించారు. రెండు కిలోల పిఎస్బి ని విత్తన శుద్ధి నారు కట్టలు ముంచే పద్ధతి,ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అన్నారు. తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా బాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చులు తగ్గించుకోవచ్చున్నారు.నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుంచి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీమీటర్ల పిఎస్బీ ద్రవాన్ని లేదా కిలో పీఎస్బీ ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలన్నారు.ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో రెండు నుంచి మూడు కిలోల లేదా ఒక లీటరు ద్రవాన్ని కలిపి చల్లుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఏఈఓ అఖిల్ , వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రజ్ఞ, అఖిల ,సుష్మతేజ, హవీలా దివ్య, రైతులు పాల్గొన్నారు.

# వార్డులలో పరిశుభ్రత కార్యక్రమాలపై తనిఖీ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, కమిషనర్ బి. కిషన్, మెడికల్ ఆఫీసర్ నిర్మలారెడ్డిలు పలు వార్డులను పర్యటించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చుట్టు పరిసరాలతో పాటు వరద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డుపక్కల చెత్త చెదారం తో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జియో ట్యాగింగ్ కార్యక్రమం ప్రాపర్టీ టాక్స్ ప్రక్రియలను పరిశీలించారు. మున్సిపల్ ప్రజలు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు, శనిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన అధికారులు

జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో అధికారుల బృందం శుక్రవారం 300 మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.... ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విద్యాసంస్థలు, ఇండ్లు, ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలకు మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ డి ఇ నరసింహ రాజు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేయాలి

# అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

జహీరాబాద్, మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బర్దీపూర్, చిలేపల్లి తాండ, ఎల్గోయి నిమ్జ్ పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం సేకరించిన భూములను పరిశీలించారు. నిమ్జ్ భూ సేకరణ వచ్చే వివరాల మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వం సేకరించిన భూమి, మిగిలిన భూమి వివరాలను అధికారులు అడిగి తెలుసుకొని భూ సేకరణ వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఉగ్గేల్లి నుంచి బర్దీపూర్ శివారు వరకు వేసిన రోడ్డును పరిశీలించారు. వారి వెంట జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, జహీరాబాద్ ఆర్డర్ రాంరెడ్డి, తహసీల్దార్ తిరుమలరావు,సర్వేర్లు నర్సింలు,లాల్ సింగ్,నిమ్జ్ అధికారులు ఉన్నారు.



# ఐఐఐటీలో ప్రవేశం పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్మానం

కంది మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందిన 13 మంది విద్యార్థులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానికులు, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సత్కరిం చారు. జ్ఞాపికలతో పాటు నగదు బహుమతులు కూడా అందించారు. ఈ సం దర్భంగా వారి ప్రతిభను అభినందిస్తూ గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.



# మానవత్వాన్ని చాటుకున్న పుల్లూరు ఉమేష్

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో కోహెడ మండల కేంద్రానికి చెందిన ఓ పాపకు అత్యవసరంగా బ్లడ్ అవసరమని తన మిత్రుడు కాల్ చేయగానే వెంటనే స్పందించిన బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే వెళ్లి పాపకు బ్లడ్ ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా అతనిని పలువురు అభినందించారు.




# రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

## చిత్రపటానికి క్షీరాభిషేకం



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో నూతన రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ ఛైర్పర్సన్ సుహాసిని రెడ్డి హాజరైనారు. మండల కాంగ్రెస్ పార్ట్ నాయకులు పాల్గొన్నారు.

### బొమ్మారెడ్డి గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....చౌటకూర్ మండలం లోని బొమ్మ రెడ్డి గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ శోభ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ,బియ్యం శుభ్రం చేయకుండా , వంటలు చేసి వడ్డించడం తో విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వస్తున్నట్లు విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడంతో,విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వార్డెన్ శోభ వ్యవహరిస్తున్నట్లు తేలడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డెన్ ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లుజిల్లా గిరిజన సంక్షేమ అధికారి సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

### హరితహారంలో పాల్గొని మొక్కలు నాటిన ప్రముఖులు



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ సుహాసిని రెడ్డి అటవీ శాఖ మెదక్ డిఎఫ్ఓ రవి ప్రసాద్, అర్ ఎఫ్ ఓ అర్చన మరియు సిబ్బందితో కలిసి రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొనీ మొక్కలను నాటడం జరిగింది. కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్ర గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సార రామా గౌడ్ దుర్గారెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ బొట్ల నవీన్ గుప్తా మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి పురుషోత్తం పోలా నవీన్ సందీప్ పాష రవి సాగర్ ఆంజనేయులు ప్రభు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో 4,88,000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి

### - జూనియర్ కాలేజ్ లో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్ సూర్య : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నర్సాపూర్ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి శుక్రవారం కొల్చారం మండల కేంద్రంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 4,88,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆవుల రాజీ రెడ్డి మాట్లాడుతూ, సీఎం సహాయనిధి ఆరోగ్య మరియు ఆర్థిక ఇబ్బందుల్లో బాధపడుతున్న వారికి ఎంతో భరోసాగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తమకు





ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆవుల రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేయడం నా బాధ్యత. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంది. న్యాయం, సంక్షేమం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం,అని పేర్కొన్నారు కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన సొంత నిధులతో మినీ ఆర్ఓఆర్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మినీ ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ 100 హెచ్ పి ఎల్ కెపాసిటీ ప్రారంభించడం జరిగింది.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) పోతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ నర్సింలు అంశాన్ని పల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మహేశ్వర్ రెడ్డి ఆశన్న గారి శ్రీశైలం ఫహాద్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం తాసిల్దార్ కి టీ ఎస్ యు టి ఎఫ్ వినతి పత్రం అందించారు – ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూ ఎస్ పి సి)

కొల్చారం మేజర్ న్యూస్ సూర్య : మెదక్ జిల్లా కొల్చారం మండలం తహశీల్దార్ శ్రీనివాస్ చారి కి వినతిపత్రం సమర్పించిన టీఎస్ యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు కూల్చారం మండల బాధ్యులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం లో వివక్షకు గురైన విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆశించామని కానీ కొత్త రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు గడిచిన విద్యారంగంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం అవుతున్న పరిస్థితులు కనబడుతున్నాయని రాష్ట్రం సాధించిన ఉద్యమ పార్టీగా తమను తాము ప్రకటించుకుని అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసానికి గురి చేసింది ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసింది ప్రశించిన వారిపై కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పింది ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలు మేలు జరిగే విధంగా చేస్తామని అనేక హామీలు ఇచ్చి ఇప్పటికి 19 నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కార్మికుల పట్ల ఎటువంటి



చర్యలు తీసుకోలేకపోయింది ఇప్పటికైనా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యూ ఎస్ పి సి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కనకరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పెన్సిళ్లు పంపిణీ



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని గంగారం ప్రభుత్వ పాఠశాలలో 70 మంది విద్యార్థులకు . ప్లేట్లు, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ రాజు తన తల్లి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్లేట్లు అందించగా, యువకుడు సద్దాం హుస్సేన్ పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. చదువులో ఇబ్బంది లేకుండా ఉండాలని ఈ సాయాన్ని అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకయ్య. రామకృష్ణ. శ్రీనివాస్. గ్రామ-స్తులు నాగేందర్. సద్దాం హుస్సేన్. రామచందర్. నజర్. ప్రవీణ్. ప్రణీత్. విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కు సిసి కెమెరాలను

### బహూకరించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్


కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కు సిసి కెమెరాలను మండలం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్ శుక్రవారం రైతు వేదిక వద్ద నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఆధ్వర్యంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి కి బహూకరిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు నవీన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 8 సిసి కెమెరాలతో కలిగిన రెండు సెట్లలను అడ్వాన్స్ టెక్నాలజీ తో కూడుకున్నటువంటి నైట్ విజన్ కెమరాలు గ్రామ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇవ్వడం జరిగిందని, విటి ఖరీదు 60 వేలు ఉంటుందనీ ఈ సందర్భంగా నవీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు చంద్రా గౌడ్, దుర్గా రెడ్డి, రాజీవ్ రెడ్డి, సందీప్



కుమార్, బిస పురుషోత్తం, బి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లోని తాల్కటోర స్టేడియంలో గాలి అనిల్ కుమార్

### -టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్





కొల్చారం మేజర్ న్యూస్ సూర్య: ఢిల్లీ లోని తాల్కటోర స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ , బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, బీసీ మేధావులు, బీసీ సంఘాల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### : జిన్నారం ఎస్ ఐ హనుమంతు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిన్నారం నూతన ఎస్ ఐ హనుమంతు అన్నారు. మండలంలోని వావిలాల గ్రామ సమీపంలోని పీర్ష చెరువును శుక్రవారం ఎస్ ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రస్తుతం చెరువులు, వాగులు, చెక్ డ్యాంలు పొంగి పొర్లుతున్నాయని , వరద ప్రవాహంలో రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : చెత్త సేకరణలో నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చెత్త సేకరణ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తడి చెత్త, పొడి చెత్తను ఇంటింటి నుంచి వేర్వేరుగా సేకరించాలన్నారు. చెత్త వర్గీకరణకు ప్రజలలో అవగాహన పెంచేలా వార్డు అధికారులు ఇంటింటికి తిరిగి వివరించాలని సూచించారు. క్రమం తప్పకుండా డ్యూటీ నిర్వర్తించకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని చెప్పారు.

# రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ

## కలెక్టర్ రాహుల్ రాజ్ - ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్ సూర్య: మెదక్ జిల్లా కొల్చారం మండలం శుక్రవారం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలానికి నూతనంగా 1772 రేషన్ కార్డులు మండలానికి రావడం జరిగింది ఇందులో కొత్తగా వచ్చినవి 384 రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులో ఎంట్రీకాబడ్డా 1388 రేషన్ కార్డులు వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ రేషన్ కార్డ్ ప్రక్రియ ఇంకా ముగియలేదు రేషన్ కార్డ్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది రేషన్ కార్డు లేని వారు ఎవరైనా ఉంటే మీ సేవలో అప్లై చేసుకోవాలని తెలిపారు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి అన్ని హామీలు చెప్పిన విధంగా ప్రజలకు హామీలు నెరవేర్చాలని రైతులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని అన్నారు కేసీఆర్







ప్రభుత్వంలో 608000 నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ నిత్యానంద కొల్చారం మండల తాసిల్దార్ శ్రీనివాస్ చారి నర్సాపూర్ఆర్డిఓ మైపాల్ రెడ్డి కొల్చారం మండలం బిఆర్ ఎస్ నాయకులు రాంపల్లి గౌరీ శంకర్ యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు యాదవ్ గౌడ్ చిట్యాల యాదయ్య గౌరీ శంకర్ సొసైటీ చైర్మన్ మనోహర్ చిట్యాల యాదయ్య నరేందర్ రెడ్డి ముత్యం ప్రవీణ్ ముత్యం గారి సంతోష్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ యొడుగుల కృష్ణ యువత అధ్యక్షులు ఆంజనేయులు సోమ నర్సింలు ఆర్కే రవీందర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో పెరిగిపోతున్న అక్రమ షెడ్లపై ప్రజల అగ్రహం

- అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు...తొలగించాలంటూ అధికారులకు గ్రామస్తుల విన్నపం
- మున్సిపల్ అభివృద్ధికి అడ్డుగా అక్రమ షెడ్లు
- అక్రమ షెడ్ల వల్ల మున్సిపల్‌కు ఆదాయ నష్టం
- నిబంధనలు అతిక్రమిస్తున్న షెడ్ల యాజమాన్యం
- షెడ్ల నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవు
- షెడ్డు పరిమాణం పరిమితులు షడ్యాక్ నిబంధన మేరకు ఉండాలి
- షెడ్డు నిర్మాణం మున్సిపల్ బిల్డింగ్ కోడు ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఉండాలి
- అదంతా జాంతానై అంతా నా ఇష్టం అంటున్న షెడ్ల యాజమాన్యం

పటాన్ చేరు మేజర్ న్యూస్: గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో విచ్చల విడిగా షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. 2000 గజాల భూమిలో నాలుగు షెడ్లు, ఏర్పాటు చేసి, ఎలాంటి పరిణామాలు పాటించకుండా, వారి ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు చేపడుతున్నారు. జిన్నారం మండలం, గడ్డపోతారం ఇటీవల మున్సిపల్ గా ఏర్పాటు కావడంతో, ఇండస్ట్రియల్ ప్రాంతానికి ఆనుకోనున్న భూములపై కమర్షియల్ దందాలకు దిగుతున్న షెడ్ల వ్యాపారస్తులు, ఎలాంటి పర్మిషన్లు లేకుండా అధికారులను మేము మేనేజ్ చేసుకున్నాం, అంటూ వారి ఇష్టను మేరకు, మున్సిపల్ ఆదాయానికి భారీ గండి కొడుతూ, పెద్దపెద్ద షెడ్ల నిర్మాణాలు జరుపుతున్నారు.

**మున్సిపల్ కార్యాలయం కు కూతవేటు దూరంలో షెడ్ల నిర్మాణం....**

మున్సిపల్ పరిధిలో ఇష్టాను సారంగా అక్రమ షెడ్లు నిర్మిస్తుంటే, అధికారులంతా గప్చుప్ గా ఉండటంపై, గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. చర్యలు తీసుకోవలసిన అధికారులే మౌనంగా ఉండటం చాలా విడ్డూరంగా ఉంది అంటూ గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.

**మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా...**

మేము ఎలాంటి పరిమిషన్లు ఇవ్వలేం, షెడ్లకు అంటూ అయన తెలిపారు,
తక్షణమే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారికి తెలియజేస్తాం,
అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ల పై చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ తెలిపారు.

**షెడ్ల నిర్మాణానికి ముందుగా అనుమతి తప్పనిసరి..**

హెచ్ఎండిఏ పరిధిలో ఏదైనా షెడ్డు నిర్మాణం చేపట్టే ముందు హెచ్ఎండిఏ నుండి నిర్మాణ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని అధికారులు తెలిపారు.
ఆర్కిటిక్ ద్వారా తయారుచేసిన, నిర్మాణ ప్లాను హెచ్ఎండిఏ కి సమర్పించి ఆమోదం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలి.
పర్మిషన్ లేకుండా నిర్మిస్తే జరిమానాలు, కూల్చివేత తప్పదు,





పర్యావరణ పరిరక్షణ,సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరి

షెడ్డు నిర్మాణం పర్యావరణ, ప్రమాణాలు అగ్నిమాపక భద్రత నిబంధనలు పాటిస్తూ ఉండాలి, ఇదంతా ఏమి ఏర్పాటు చేయకముందే షెడ్ల నిర్మాణం చకచకా జరుగుతుంది.

షెడ్ల యాజమాన్యాలకు, రాజకీయ నాయకుల అండ ఉండడంతో, రెచ్చిపోతున్న షెడ్ల యాజమాన్యం.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ షెడ్ల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు గ్రామస్తులు.

## వాటర్ పోలోలో జాతీయ స్థాయికి ఎంపికైన రెహమాన్ శ్లోక శ్రీవాణి హై స్కూల్ విద్యార్థి ప్రతిభ కనపరచిన ఘనత

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డిఎస్ఎ స్విమ్మింగ్ పూల్‌కు చెందిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ వాటర్ పోలో విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 10వ తెలంగాణ జూనియర్, సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఎంపికల్లో ఈ విజయాన్ని సాధించాడు. వాటర్ పోలో విభాగంలో తెలంగాణ నుండి ఎంపికైన స్విమర్లకు తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉమేష్ అభినందనలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి బాలల విభాగంలో రెహమాన్ జాతీయ స్థాయికి ఎంపికైన ఏకైక ప్రతినిధిగా నిలిచాడు.



వచ్చే నెల ఆగస్టు 4 నుండి 8 వరకు బెంగళూరులో జరగనున్న 51వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో ఆయన పాల్గొననున్నాడు. జిల్లాస్థాయి స్విమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ సమాచారం అందించారు. డివైఎస్ఓ కాసీం బేగ్ అభినందనలు తెలుపుతూ, రెహమాన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

## పార్క్ స్థలం కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ఎన్రిచ్ పార్క్ స్థలం కబ్జా చేస్తూ అక్రమ రోడ్డు నిర్మాణం జరుగుతుందని నేటి దినపత్రిక సూర్య లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం సర్వే సంఖ్య 84, 85 లోని పార్కు స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా వేసిన రోడ్డు మార్గాన్ని కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు టౌన్



ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో ట్రెంచ్ చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పార్క్ స్థలాలను ఆక్రమించాలని చూస్తే ఉపేక్షించేది లేదని అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్ ,రవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు, అంగన్వాడి, పాఠశాల పరిశీలన : ఎంపీడీవో సత్తయ్య యాదవ్





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల ఎంపీడీవో ఇటీవల బన్సాన్పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రామ్ కింద జరుగుతున్న ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి పనుల పురోగతిని తనిఖీ చేశారు. అలాగే గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అక్కడి చిన్నారులకు అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, టీచర్లు తయారుచేసిన చార్ట్‌లు, గుళ్లపై అందంగా అతికించిన అక్షరాల డిజైన్లు అభినందించారు. అంగన్వాడి కేంద్రాల్లో సేవల నాణ్యత బాగుందని ఎంపీడీవో ప్రశంసించారు. అదే సమయంలో అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు పైనా పరిశీలించారు. మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా?, ఆహార నాణ్యత ఎలా ఉందన్న విషయాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా సరఫరా చేయబడుతున్న ఆహారం శుద్ధిగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మల్లేశం. విజయలక్ష్మి. నిర్మల. అంగన్వాడీ టీచర్స్ శ్రీలత. ఆండాలు. గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన గుణాత్మక విద్యతో ఉత్తమ మార్కులు

## విద్యకు క్రమశిక్షణ, పరిశుభ్రత దోహదపడుతుంది : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కౌడిపల్లి మేజర్ న్యూస్: విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ప్రతిరోజు ఉపాధ్యాయులు ఆడిగితెలుసుకోవాలనీ, భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ శుక్రవారం కౌడిపల్లి మండలం కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. పదవ తరగతి గదిలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలి అన్నారు. ఒక వేల చదివినా మంచి మార్కులు రాకున్నా అధైర్య పడవద్దని మళ్లీ కష్టపడి చదివితే ఖచ్చితంగా మంచి మార్కులు సాధింస్తారని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలన్నారు. సమస్యలుంటే తక్షణం పరిష్కరించాలన్నారు. పరిశుభ్రత పై ప్రధానంగా దృష్టి పెట్టాలని,



భోజనం చేసేముందు చేతులు కడిగే విధానం తెలియజేస్తూ అవగాహన పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు వేడిచేసి చల్లార్చిన త్రాగునీటినే తాగాలని విద్యార్థులకు తెలుయజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ రేషన్ కార్డులు

## ✦ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపునిండా సన్న బియ్యం పెట్టాలన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని 10 సంవత్సరాల యువతి యువకులకు వివాహం జరిగి వారికి పిల్లలు పుట్టి పెద్దగా అయిన ఇప్పటివరకు రేషన్ కార్డు లను ఇవ్వలేదని కనీసం వారి పిల్లల పేర్లను కూడా రేషన్ కార్డులో చేర్చడానికి కూడా బిఆర్ఎస్ మరియు మాజీ ముఖ్యమంత్రి అవకాశం కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను హాలో లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డులు ప్రజలకు అందించమని మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు రేషన్ కార్డు లు అందుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు నాగల్ గిద్ద మండలనికి







నూతన రేషన్ కార్డులు మొత్తం 371 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా కొంతమంది అప్లై చేసుకున్న వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు రేషన్ కార్డుల పంపిణీ పక్కియ నిరంతరమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాగీదారి న్యాయ సమ్మేళనంలో నిర్మలా జగ్గారెడ్డి

### : ఓబీసీలకు సముచిత ప్రాతినిధ్యం అవసరం - నిర్మలా జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్: ఢిల్లీ నగరంలో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భాగీదారి న్యాయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ (టీజీఐఐసీ) ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధించాలంటే ఓబీసీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్



కల్పించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఇది బీసీల హక్కుల పరిరక్షణకు కీలకంగా నిలుస్తుందన్నారు.

## త్వరలో కంకోల్ పీహెచ్ సీని ప్రారంభిస్తాం

### : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ



మునిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని కంకోల్ లో నూతన నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అందుకు త్వరలోనే పీహెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. మునిపల్లి మండలం కంకోల్ లో కూరగాయల మార్కెట్, పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని శుక్రవారం నాడు సంగారెడ్డిలోని తన నివాసంలో రెవెన్యూ, కంకోల్ గ్రామ నాయకులతో మంత్రి దామోదర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశువుల, కూరగాయల సంత కోసం స్థలాన్ని సేకరించాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి పీఎస్ ను తనిఖీ చేసిన ఎస్పీ





మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో గల మునిపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు. ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదగా మాట్లాడడంతోపాటు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ , పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రమాద అంచున ఉన్న చెరువులు, కుంటల వద్దకు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట స్టేషన్ ఇంచార్జి, ఏఎస్ఐ బక్కన్న, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన

## : రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడు గ్రామంలోని రైతు వేదిక వద్ద లోహిత్ సాయి హాస్పిటల్ సిద్దిపేట సౌజన్యంతో తాజా మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ అవకాశాన్ని పెద్ద చీకోడు గ్రామ ప్రజలతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో గుండె దడ ఛాతీ నొప్పి గుండెల్లో మంట బిపి షుగర్ స్త్రీల సంబంధిత సమస్యలు కిడ్నీలో రాళ్ళు ఇతర కిడ్నీ సమస్యలు మోకాళ్ళ నొప్పులు కీళ్ల నొప్పులు కడుపు నొప్పి,కడుపులో మంట ఇలా అనేక రకాల సమస్యలకు ఉచితంగా రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు ఎముకల పరీక్షలు నిర్వహించారు. సుమారు 350,400 మంది ప్రజలకు ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యానిపుణులు డాక్టర్ భాస్కర్ వైద్యురాలు,వైద్య సిబ్బంది. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ గంభీర్పూర్ మాజీ సర్పంచ్ కరికే భాస్కర్ ఆరెపల్లి మాజీ సర్పంచ్ క్రిష్ణంరాజు గ్రామ ఉపసర్పంచ్ గ్రామ మాజీ పాలకవర్గం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన

## : దుబ్బాక మున్సిపల్ బి జె పి అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ని చెర్వాపూర్ కి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం రోజున మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కృషితో మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బిజెపి నాయకులతో కలిసి పంపిణీ చేసిన దుబ్బాక మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఈ కార్యక్రమం లో దిశా కమిటీ సభ్యులు సుంకోజు ప్రవీణ్ దుబ్బాక జిల్లా నాయకులు ఎస్ ఎన్ చారి పుట్ట వంశీ దుబ్బాక మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి దుబ్బాక మున్సిపాలిటీ కార్యదర్శి భరత్ చారి మండల నాయకులు అశోక్ బూత్ అధ్యక్షులు సంజయ్ బి జె వై నాయకులు పల్లె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమం

**● రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి ప్రామాణికం ● అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ ● ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ● నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి**

కౌడిపల్లి మేజర్ న్యూస్: సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తోపాటు నర్సాపూర్ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 2508 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితోపాటు 10 వేల 500 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు. జిల్లాలో 87,491 మంది రైతులు ఖాతాల్లో 645 కోట్లు రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలో 28,790 మంది రైతుల సంబంధించి 211 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి. ప్రామాణికం గా చెప్పుకోవచ్చు అన్నారు. ఈనెల 25 నుండి 10వ తారీకు వరకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు. అనేక సంక్షేమ పథకాలకు ఆధారం రేషన్ కార్డు అన్నారు. సీఎంఆర్ఎఫ్ రాజీవ్ ఆరోగ్యశ్రీ వీటన్నిటికీ రేషన్ కార్డు



తలమానికమన్నారు. వడ్డీ లేని రుణాలు నర్సాపూర్ నియోజకవర్గంలో మహిళలందరికీ అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, తాసిల్దార్ జీ కృష్ణ, ఎమ్ పి డి ఓ శ్రీనివాస్ , డెప్యూటీ తహసిల్దార్ జహీర్, అర్ ఐ శ్రీహరి, సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం కబ్జా ముగ్గురిపై కేసు నమోదు

### జిల్లా యువజన క్రీడా శాఖ సీనియర్ అసిస్టెంట్ అభినయ్ పోలీసులకు ఫిర్యాదు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలోని సర్వే సంఖ్య 254లో ప్రభుత్వ క్రీడా స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బొల్లారానికి చెందిన రాజ్ గోపాల్, జీతయ్య, ప్రవీణ్ మరి కొంతమంది వ్యక్తులు క్రీడా ప్రాంగణంలోకి చొరబడి అక్రమంగా కంటైనర్ ఏర్పాటు చేశారు. అధికారులు పెట్టిన క్రీడా ప్రాంగణం బోర్డును తొలగించి ధ్వంసం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించాలని చూసిన వ్యక్తులపై జిల్లా యువజన క్రీడల శాఖ సీనియర్ అసిస్టెంట్ అభినయ్ కుమార్ సిఐ రవీందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐ ఎం.రవీందర్ రెడ్డి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సైబర్ నేరాలు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక ఎస్ ఐ రాజేష్, ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని ఎలాంటి సమస్యలు సందేహాలు ఉన్న 112 కు డయల్ చేసినచో కావలసిన సహాయం అందుతుందని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు ఏదైనా సమస్యతో బాధపడుతున్నట్లయితే ముందుగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా స్నేహితులకు చెప్పి పరిష్కరించుకోవాలని అలా సమస్య పరిష్కారం కానీ పక్షంలో 112 కు డయల్ చేసి సహాయం పొందొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులుగౌస్,ఏఏపిసి చైర్మన్ ఇందిర,గ్రామ కార్యదర్శి చంద్రహాస్,పర్షరాములు, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్,నరేష్,కుమారస్వామి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ విజయ్,రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించండి : దివ్యాంగుల కోరిక



వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలో గల దివ్యాంగుల సంఘం నాయకులు, ఎంపీడీవో అంజయ్యకు వినతి పత్రాన్ని అందజేసినారు .స్థానిక సంస్థలు, జడ్పిటిసి ,ఎంపిటిసి, సర్పంచ్ ,ఎన్నికలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీ ,రూ,, 4000 నుండి 6000 రూ,, పెంచాలని ,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరినారు .మండల పరిధిలో గల 320 మంది వికలాంగులకు ఏ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వము ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు దివ్యాంగులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ నాయక్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖలీల్ మియా, నర్సింలు, అఖిల్, జయరామ్ రాజు ,మొదలగు వారు పాల్గొన్నారు.

## విహెచ్ పిఎస్ కమిటీ సభ్యుల సమావేశం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం వీహెచ్పీఎస్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మాట అమర్ మాదిగ మాట్లాడుతూ వీహెచ్పీఎస్ పింఛన్దారుల పెంపుకొరకై ఈనెల 28న మెదక్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బాసిపల్లి పాండు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుమార్, కోశాధికారి సంధి గళ్ళ భూమయ్య, విహెచ్పిఎస్ రామయంపేట మండల అధ్యక్షులు పాతూరు శీను, నిజాంపేట మండల అధ్యక్షులు కొమ్మట రామస్వామి, మహమ్మద్ అక్బర్, గరుగుల చంద్రం, దయాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం

### : ఇందిరమ్మ ఇండ్ల యొక్కమొదటి దశ బిల్లు లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండల పరిధిలోని సక్రునాయక్ తండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజం చేయాలనే ఉద్దేశంలో భాగంగా శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల యొక్కమొదటి దశ బిల్లు(బెస్మిట్)లను లబ్ధిదారులకు అందజేసిన శసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంతో ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ





ఇండ్లను అందించామని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఎంత త్వరగా ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా మీ అకౌంట్లోకి డబ్బులు పడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్ నారాయణ జాదవ్, మనోహర్ పాటిల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి నెహ్రూ నాయక్ మాజీ జడ్పీటీసీ, బస్వారాజ్ పాటిల్ మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్ తండా పెద్దలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం.... అప్రమత్తంగా ఉండండి

### : జోగిపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ సంగారెడ్డి

అందోల్ మేజర్ న్యూస్: వర్షాకాలం సిజినల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలనీ, వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి అన్నారు. శుక్రవారం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంఓ అశోక్, వైద్య సిబ్బందితో కలిసి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలనీ అధికారులను ఆదేశించారు. ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరింత మెరుగైన వైద్యం చేసే విధంగా వైద్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు.ఇన్ పేషెంట్ రోగులకు డైట్ ఫుడ్, పాలు, ఇడ్లీ బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై ప్రజలకు అవగాహన



కల్పించాలన్నారు.జ్వరం వచ్చినప్పుడు వెంటనే రక్తపరిక్ష చేయించుకుని అది ఏ రకమైన జ్వరమో నిర్ధారించుకోవాలనీ,. ఇష్టానుసారంగా సొంత వైద్యానికి పోవద్దు.వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈ సమయంలో వ్యాధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముందన్నారు.విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్య వహరించిన శాఖ పరంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట వైద్యులు, వైద్య సిబ్బంది, పలువురు ఉన్నారు.

# నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను బుధవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇలా మాట్లాడుతూ నర్సాపూర్ ప్రభుత్వ





కళాశాలలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకుని వాటర్ ప్లాంట్ ఇవ్వడంతో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు రాజిరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ వాడకం పట్ల లాభ, నష్టాల పై విద్యార్థులకు అవగాహన

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : ఫోన్ వాడడం పట్ల లాభాలు నష్టాలపై శుక్రవారం నాడు షీ టీమ్స్ బృందం మండల కేంద్రమైన మునిపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొబైల్ వాడకం వల్ల కలిగే లాభాలు, నష్టాలు, తల్లిదండ్రులకు ఇన్సూరెన్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, ఇంటర్నెట్ వల్ల





ప్రయోజనాలు, నష్టాలు, ఫోటో షేరింగ్ తదితర వాటిపై షీ టీమ్స్ బృందం రవీందర్, వీరప్ప, సంతోషి తదితరులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ మల్లిక, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు.

# "రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### - అప్లికేషన్ డేట్ ఆధారంగా పారదర్శక పని తీరు
### - ప్రజల మనసు గెలుచుకున్న తాసిల్దార్ టీమ్





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల రెవెన్యూ కార్యాలయం ప్రజలతో మమేకమై పనిచేస్తోంది. తాసిల్దార్ అశోక్ కొత్త రేషన్ కార్డుల జారీ, పేర్ల తొలగింపు, మార్పులు చేర్పుల ప్రక్రియ వేగంగా, నిరంతరంగా సాగుతోంది. "ప్రతి దరఖాస్తును బాధ్యతగా చూసుకుంటున్నాం. ప్రజలు ఆందోళన చెందవద్దు," అని తాసిల్దార్ స్పష్టం చేశారు. భూభారతి సదస్సులో వచ్చిన ఫిర్యాదుల్ని సైతం ప్రత్యక్షంగా స్వీకరించి, ఆయా దరఖాస్తులను ఆధారంగా తీసుకొని ఆన్‌లైన్ ప్రక్రియను డేట్ వారీగా పరిష్కరిస్తున్నాం, అని తెలిపారు. ప్రజలు తరచూ వినిపించే ప్రశ్న – "పని ఎప్పటికి పూర్తవుతుంది?" స్పష్టమైన సమాధానం ఇస్తూ, పూర్తిస్థాయిలో పరిష్కారం కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నామని తాసిల్దార్ వివరించారు.

సెలవులలో సైతం వెనుకడుగు వేయకుండా, దరఖాస్తులపై పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది విధేయతను ప్రజలు గుర్తిస్తున్నారు. గత అధికారులతో పోల్చుకుంటే, ఇప్పుడు పనిచేస్తున్న తాసిల్దార్. సిబ్బంది దృష్టిలో పారదర్శకత, స్పందన, ప్రజల పట్ల బాధ్యత స్పష్టంగా కనిపిస్తోంది.

# ఐటిఐ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ రామానుజ

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ఐటిఐ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ నందివాడ రామానుజ శుక్రవారం తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, డ్రాఫ్ట్ మాన్, సివిల్ కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ట్రేడులలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, 14 సంవత్సరాలు నిండి వుండి, పదవ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. www.iti telangana. gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అందులో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను అప్లోడ్ చేయాలని సూచించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు మొబైల్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఐటిఐ కాలేజ్ డిఇఓ తిరుపతిని 8309865463, 9866205046 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# నూతన ఎస్సై మధుసూదన్ రెడ్డిని

### కలిసిన బిఆర్ఎస్ నాయకులు



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం కల్హేర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై మధుసూదన్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మాజీ సర్పంచ్ లు సంగయ్య బాబ్య నాయక్ ఈశ్వర్ పలువట్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**● మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ● అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు ● నిర్మాణంలో నాణ్యత పాటించాలి ● భూసమస్యలు నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి ● ఎరువులు పక్కదారి పడితే సహించేది లేదు ● మెనూ తప్పనిసరి పాటించాలి**





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని దౌలతాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి పర్యటించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎం మరియు స్వీపర్ లు తప్ప ఎవ్వరు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి కంప్లైంట్ రాసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ ద్వారా విధులు సక్రమంగా నిర్వహించకుండా సమయానికి ఆసుపత్రి కి రాని అందరి మీద యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పిఎచ్ సి మొత్తం కలియ తిరిగి అన్ని వార్డులు, మరుగుదొడ్లు ఎల్లపుడు శుభ్రంగా ఉంచుకోవాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్యం చేయడమే ముఖ్యమైన విధి అని విధులు చేయకుండా నిర్మొహమాటంగా సమాధానాలు చెబితే సహించేది లేదని హెచ్చరించారు.మండల పరిధిలోని తండా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు 19 మంది లబ్ధిదారులలో 9 లబ్ధిదారులు గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. ఇందిరమ్మ ఇందిరమ్మ లబ్ధిదారులైన బానోతు రాజవ్వ, బానోతు కమల ఇంటి నిర్మాణాలను పరిశీలించి ఆర్థికంగా ఇబ్బందుల వల్ల పిల్లర్ లేకుండా ఇల్లు నిర్మించుకున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ తరుచు పర్యవేక్షణ చేసి కింద బేస్ గట్టిగా ఉండి నిర్మాణం లో నాణ్యత



ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలని తెలిపారు. మండలం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనవి అన్ని గ్రౌండింగ్ చేసి నిర్మాణం పూర్తి అయ్యేలా పనిచేయాలని ఏం పి డి ఓ సయ్యద్ గఫూరు ఖాద్రి ఆదేశించారు.మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ-భారతి రెవెన్యూ సంస్థల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అప్లికేషన్లు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని తాసిల్దార్ చంద్ర శేఖర్ని ఆదేశించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎరువుల లభ్యత గూర్చి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్ని రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ స్టాక్ ఏ రోజున ఎంత మంది రైతులకు ఎరువులు అమ్మినట్లు ఆరా తీశారు. ఈ- పాస్ మిషన్ మరియు ఇతరత్రా వివరాలు సరిగ్గా లేనందున సిబ్బందిపైన ఆగ్రహం వ్యక్తం చేసి రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి డిసిఓ వచ్చి పూర్తి విచారణ చేయవలసిందిగా ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలిగేలా అక్రమంగా ఎరువులు పక్క దారీనా పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఎంత భూమి ఉంది దాని ప్రకారమే ఎరువులు అమ్మాలని పూర్తి సమాచారాన్ని రిజిస్టర్ లో మెయింటైన్ చేయాలని ఏవో సాయి కిరణ్ మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ ప్రకారం వెజిటబుల్ కర్రీ, సాంబారు, గుడ్డు వండుతున్నట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. విద్యార్థులకు రుచికరంగా వండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పదవ తరగతిలో సాంఘిక శాస్త్రం లో డిజిటల్ క్లాస్ లలో రాష్ట్రాల గుర్తించే ప్రక్రియని పిల్లలు బాగా చేస్తున్నారని అభినందించారు. బాగా చదువుకోవాలని మ్యాపింగ్ ప్రకారం గుర్తు చేసుకుంటే సోషల్ సబ్జెక్ట్ ను సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. తరగతిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు... భోజనం రుచికరంగా ఉన్నాయా, హాస్టల్ వసతి సౌకర్యంగా ఉందా అని అడగ్గా బాగానే ఉందని తెలిపారు. బాగా చదువుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంట గదిలోకి వెళ్ళి సిబ్బందితో మాట్లాడుతూ.. వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ ప్రకారం రుచికరంగా వండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అన్ని రిజిస్టర్ లు వెరిఫై చేశారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్గిద్ద మండల పరిధిలోని ఎస్గి గ్రామంలో గ్రామ స్వరాజ్యం సంస్థ కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం దానిని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం వలన అనేక పేద మధ్యతరగతి మహిళాలకు ఇదో గొప్ప సువర్ణ అవకాశమని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మహిళలకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తున్నామని ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం ప్రారంభం నుంచి నేటి వరకు 200 కోట్ల మహిళలు ప్రయాణించడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి రహీమ్, తాజా మాజీ సర్పంచులు గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్ నారాయణజాదవ్, మహిళలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..!

**- శిబిరం ఏర్పాట్ల పనులను పరిశీలించిన**

**- డీసీపీ మధుకర్ స్వామి**



నేడు దుబ్బాక పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్, మల్కాజ్గిరి డీసిపి మధుకర్ స్వామి తెలిపారు.గురువారం వైద్య శిబిర ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.అఖిల్ రాజ్ ఫౌండేషన్,దుబ్బాక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఇట్టి మెగా వైద్య శిబిరానికి కిమ్స్ ఆస్పత్రి, ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇట్టి వైద్య శిబిరంలో ముఖ్యంగా క్యాన్సర్ చిన్నపిల్లల నిపుణులు,కంటి, దంత,ఆర్థోఫిట్,న్యూరో, మహిళలకు సంబంధించిన కార్పొరేట్ వైద్యులతో పాటు 26 మంది వైద్యులు పాల్గొంటారన్నారు. ఇట్టి మెగా వైద్య శిబిరానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త చింతరాజు నల్ల శ్రీనివాస్, కూర వేణుగోపాల్,వెనిశెట్టి సుభాష్,పడకంటి రాజు,కూర ప్రభాకర్,దుబ్బాక మెడికల్ అసోసియేషన్ యూనియన్ నాయకులు వడ్లకొండ శ్రీధర్,బింగి ప్రభాకర్,సమీర్,భూపాల్ అవదూత జగదీశ్,తో పాటు అఖిల రాజు పౌండేషన్ సభ్యులు ఇనుప రవి, కిసారి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రహదారుల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

## : జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**- మునిపల్లి మండలంలో సింగూరు బ్యాక్ వాటర్ లో హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ.17.7 కోట్ల నిధులు.**

**- ఆర్ అండ్ బి అధికారులతో కలెక్టర్ సమీక్ష.**

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.శుక్రవారం ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు , హెచ్ ఏ ఎం పద్ధతిలో జిల్లాలో అన్ని నియోజకవర్గాల ముఖ్యమైన రహదారుల పురోగతిపై కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులతో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు . జిల్లాలో రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా సాగాలని ప్రజలకు ప్రయాణంలో సౌకర్యం కలిగించే విధంగా రోడ్డు నిర్మాణాల కు ప్రణాళికలు రూపొందించాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.జిల్లాలో రాయికోడ్ మండలం, మునిపల్లి మండలం లోని రోడ్డులు, సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడానికి రూ. 42 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఈ నిధులతో రాయికోడ్ మండలం, సింగీతం గ్రామం నుండి హస్నాబాద్ మీదుగా కోడూరు వరకు వెళ్లే ప్రధాన రహదారిని సింగిల్ రోడ్డు నుండి డబుల్ రోడ్డుగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో పరిసర గ్రామాలకు కలయికను మెరుగుపరచడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలకు దోహదపడుతుందన్నారు. మునిపల్లి మండలంలో తాటిపల్లి నుండి మక్త కేసారం వరకు రహదారి రెండు వరసల రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.రూ. 17.7 కోట్లతో మునిపల్లి మండలం సింగూరు బ్యాక్ వాటర్ లో హై లెవెల్ వంతెన



నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. వర్షాకాలంలో ప్రమాదాలు ట్రాఫిక్ ఆటంకాలు నివారించేందుకు ఈ వంతెన కీలకంగా మారనుంది అన్నారు. సంగారెడ్డి వైద్య కళాశాల భవన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తిచేసి మెడికల్ కళాశాల యాజమాన్యానికి భవనం అప్పగించేలా ఆర్ %డ% బి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ నర్సింలు, డిప్యూటీ ఈ ఈ రవీందర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.